# పట్టి

"లంచవర్ ఇది సరిగ్గా రెండు గంటలకి రండి మీరు కూడా హాస్పిటల్ కేంటీన్‌కి వెళ్ళి టీ కాపీలు తాగిరండి"

కళ్ళు పరీక్షచేసే కాంపౌండర్ (నిజానికి డాక్టర్ చెయ్యాలి) బయట తమ కళ్ళు పరీక్ష చేయించుకోడానికి వేచివున్న నలుగురయిదు గురితో అని చేతిలో ప్లాస్టిక్ టిఫిన్, బాక్సుతో వెళ్ళిపోయాడు.

అలా కళ్ళు పరీక్ష చేయించుకోడానికి బయట వేచివున్న వాళ్ళలో శామ్యూల్ ఒకడు. ఆ గవర్నమెంట్ హాస్పిటల్‌కి ఒక ప్రభుత్వ కార్యాలయం శామ్యూల్‌ని పంపింది మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ని ఆ గవర్నమెంట్ హాస్పటల్‌నుంచి తీసుకు రమ్మని, ఆ సర్టిఫికెట్‌ని ప్రభుత్వకార్యాలయంలో ఇస్తేనేకాని వుద్యోగం రాదు.

శామ్యూల్ అన్ని మెడికల్ టెస్ట్‌లలో ఫిట్ అయ్యాడు. అంత దాకా శామ్యూల్‌కి తెలుసు తనకి కళ్ళు సరిగ కనబడవని "ఐసైట్"చాలా అధ్వాన్నంగా వుంది శామ్యూల్‌కి.

ఆ కాంపౌంజర్‌కి పదో పరకో లంచం యిచ్చికంటిచూపు సరిగానే ఉందని సర్టిఫికెట్ రాయించు కుందామనే ఉద్దేశ్యంతో డబ్బుతో వచ్చాడు. కాని ఆ కాంపౌండర్‌కి తన వృత్తి మీద గౌరవం, సిన్సియారిటీ వున్నాయని వెల్లడయింది శామ్యూల్‌కి. లంచం తీసుకొని తప్పడు సర్టిఫికెట్ ఇవ్వడు తనకి.

పరీక్షలో తన కంటి చూపు చాలా ఘోరంగా వుందన్న సంగతి విశదమయితే, ఆ సంగతి సర్టిఫికెట్‌లో వ్రాయబడితే తను వుద్యోగం వచ్చే అర్హత కోల్పోతాడు

లంచ్ తర్వాత కాంపౌండర్ శామ్యూల్ కళ్ళలో ఏదో లోషన్ వేసి పిలిచేదాకా కళ్ళు మూసుకొని కూర్చోమని చెప్పాడు.

అరగంట తర్వాత శామ్యూల్ వంతు వచ్చింది పరీక్షచేసే ఆ గది లోకి నడిచి కుర్చీలో కుర్చున్నాడు శామ్యూల్ కూర్చున్న కుర్చీకి ఆను కొని వున్న గోడ మీద, సరిగ్గా శామ్యూల్ తలమీద వుంది కంటి చూపుని కొలవడానికి ఉపయోగించే చార్టు.

శామ్యూల్‌కి ఎదురుగా వున్న గోడకి నిలువెత్తు అద్దం లోంచి వెనకాల వున్న చార్టు కనబడుతోంది శామ్యూలుకి.

"ఆ చార్టులోని మొదటి వరసలోని అక్షరాలు చదవండి" అన్నాడు కాంపౌండరు

చదివాడు శామ్యూల్.

"మిగతా వరసల్లోని అక్షరాలు కూడా చదవండి"

శామ్యూల్ అద్దంలోకి చూస్తూ చదివాడు అక్షరాలన్నీ అలుక్కు పోయినట్లుగా కనబడుతోంది చార్టు అయినా చదివాడు చార్టునంతా

"వెరీ గుడ్ ఫర్ఫెక్ట్ ఐసైట్" అన్నాడు కాంపౌండర్ అభినంది స్తున్నట్లుగా నవ్వి.

ఓ కాగితం మీద ఏదో వ్రాసి, శామ్యూల్‌కి అందించి. ఆ తరువాత వ్యక్తిని పిలిచాడు.

బయటకి వచ్చి దీర్ఘంగా వూపిరిపీల్చాడు శామ్యూల్. తన తెలివిని తన మనస్సులోనే అభినందించుకున్నాడు.

జేబులోంచి ఓ కాగితాన్ని తీసాడు ఆ కాగితంలో ఛార్టులోని అక్ష రాలు వ్రాసి వున్నాయివరసగా లంచ్ అవర్‌లో కాంపౌండర్ టిఫిన్ తిన డానికి వెళ్ళినప్పుడు, శామ్యూల్ ఆ చార్టులోని అక్షరాలని వ్రాసుకున్నాడా కాగితంలో.

తర్వాత కాంపౌండర్ తిరిగి వచ్చేదాకా ఆ ఇంగ్లీషు అక్షరాలని కంఠత చేస్తూకూర్చున్నాడు.

అందుకే అద్దంలోంచే ఆఫ్తారులోని వల్లటి అక్షరాలు అలుక్కు-పోయినట్లు కనబడ్డా వాటిని యధాతథంగా చదివినట్లు నటించగలిగాడు.

గర్వంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ గదివైపు నడిచాడు శామ్యూల్ ఓ సారి జేబులోని కళ్ళజోడుని తడుముకుని.

# రాబడి

ప్రకాష్‌నగర్‌లో గోకల్ ఇల్లు వెదకటం పెద్ద కష్టం కాలేదు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ముప్ఫైనాలుగో నంబరు బస్ఎక్కి కండక్టర్‌తో చెప్పాను ఏర్ ఫోర్ట్ బస్‌స్టాప్ రాగానే చెప్పమని.

దిగి, ప్రకాష్‌నగర్‌లోని గోకుల్ ఇంటికి పావుగంటలో చేరుకున్నాను. ఇంటి నంబరుని బట్టి. పోస్టాఫీసు సందులో తిన్నగా వెళ్ళితే కుడివైపు మూడో సందులోని ఇల్లే

గోకుల్ భార్య తలుపు తెరచింది.

"మీరా, రండి ఏ బండిలో వచ్చారు?" అడిగింది సంతోషంగా!

లోపలికి నడిచాను. గోకుల్ మంచం కోడుకి చిన్న అద్దం ఆనించి గడ్డం గీచుకుంటున్నాడు. నన్ను చూడగానే సంతోషం వెల్లివిరిసింది.

చెల్లాయ్ పెళ్ళిసంబంధం ఖాయం చేసుకోడానికి వచ్చానని చెప్పగానే గోకుల్ భార్య అడిగింది నన్ను-

"మీ పెళ్ళెప్పుడయితే?"

"ఘడియ రావాలి" అన్నాను నవ్వి.

"మరో వారంపాటు ఆఫీస్‌కి వెళ్ళనక్కరలేదు నేను హాయిగా కబుర్లు చెప్పుకుందాం. సినిమాలు చూద్దాం" అన్నాడు గోకుల్.